క్లుప్తంగా

ఆస్పత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



నవీపేట: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది, రోగుల రిజిష్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో జరుగుతున్న ప్రసూతి కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసూతి కాన్పులకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు సేవలందించాలన్నారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ సామ్రాట్, సిబ్బంది వెంకటేశ్వర్‌రావు, కిషన్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు



బోధన్‌టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల మద్దతు కాంగ్రెస్‌కే ఉంటుందని, బీజేపీకి ఉండదని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బండపల్లి రాజన్న అన్నారు. పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై స్పందించలేదని ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో డల్లా సురేశ్, పానుగంటి భరత్, కంగేకర్ గంగాధర్, కోమటి శ్రీనివాస్, ఎర్రోళ్ల పోశెట్టి, నడిపి సాయిలు, వెంకట రమణ, సంజయ్ ఉన్నారు.

గడ్డివాములు దగ్ధం

రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్‌లో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించి రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. మధ్యాహ్నం వేళ అకస్మాతుగా జరిగిన అగ్ని ప్రమాదానికి గడ్డివాములు కాలిబూడిదయ్యాయి. మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా ఎండ తీవ్రతతో అదుపులోకి రాలేదని బాధిత రైతులు తెలిపారు.

ఘనంగా కారల్‌మార్క్స్ జయంతి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం కారల్ మార్క్స్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా మాజీ కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేశ్, ఇరగట్టి సాయిలు గోవర్ధన్ పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్‌షోకు తరలిన నాయకులు

వేల్పూర్: మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్లారు. తరలిన వారిలో మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జాగ్రత్తలు పాటించాలి



రెంజల్: వడదెబ్బ నివారణ కరపత్రాలను రెంజల్ ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బంది సోమవారం విడుదల చేశారు. ఇందూర్ మదర్‌హుడ్ ఆస్పత్రి, ఆరోగ్య చైతన్య వేదిక సంయుక్తంగా ముద్రించిన కరపత్రాలను రెంజల్ పీహెచ్‌సీ వైద్యురాలు సహిస్తా ఫిర్దోస్, ఆరోగ్య చైతన్య వేదిక కన్వీనర్ రవీందర్ విడుదల చేసి మాట్లాడారు. ఎండలు మండుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రావణ్ కుమార్, సిబ్బంది రాణి, మాలాన్‌బి, ఉజ్మ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రత నియమాలు పాటించాలి



ఆర్మూర్‌టౌన్: ఉద్యోగులు విధి నిర్వహణలో భద్రత నియమాలు పాటిస్తూ విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్మూర్ డీఈ హరిచంద్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న ఎంఆర్ గార్డెన్‌లో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్ డివిజన్ ఆర్మూర్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ పొదుపు, భద్రతతో కూడిన పనులు చేయాలన్నారు. ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈ వెంకటరమణ, ఏడీఈ శ్రీధర్, రాజేశ్వర్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికల్లో నీటి కష్టాలు

- అధ్వానంగా పారిశుధ్యం
- స్నానాలకు మున్సిపల్ ట్యాంకరే దిక్కు



పేరుకుపోయిన చెత్తాచెదారం



శ్మశాన వాటికలో స్నానాల కోసం తెప్పించిన వాటర్ ట్యాంకర్

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని శ్మశాన వాటికల్లో పారిశుధ్య లోపంతో పాటు నీటి కష్టాలు తప్పడం లేదు. పట్టణంలోని 13 వార్డులో ఉన్న శ్మశాన వాటికతో పాటు సమీపంలో ఉన్న మరో నాలుగు శ్మశాన వాటికలు, హౌసింగ్‌బోర్డులో ఉన్న శ్మశాన వాటికలో కనీస వసతులు లేక అంత్యక్రియలకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధుల పట్టింపు లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో సమస్యలు తాండవం చేస్తున్నాయి. శ్మశాన వాటికల్లో పారిశుధ్య లోపంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెలువడుతోంది. ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించడం లేదు. గత ప్రభుత్వం శ్మశాన వాటికలను అందంగా తీర్చిదిద్ది అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు రూ.లక్షలు ఖర్చు చేసింది. అలాగే శ్మశాన వాటిక ఆవరణలో మొక్కలు పెంచాలని సూచించింది. కానీ ప్రస్తుతం శ్మశాన వాటికలో మొక్కలు కానరాడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంత్యక్రియలు పూర్తయ్యాక స్నానాలు చేసేందుకు నీటి వసతి లేకపోవడంతో మున్సిపల్ ట్యాంకర్‌పై ఆధారపడాల్సి వస్తోంది. శ్మశాన వాటికల్లో ఉన్న బోర్లు మరమ్మతులకు గురి కావడంతో వాటి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అంతేకాకుండా విద్యుద్దీపాలు సైతం సరిగా వెలుగడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి శ్మశాన వాటికల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

“ వసతులు ఏర్పాటు చేస్తాం



పట్టణంలో ఉన్న శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం. బోర్లు ఉన్న చోట చెత్తిపంపులు ఏర్పాటు చేసి నీటి కష్టాలు తీరుస్తాం. చెత్త చెదారంను తొలగించి శుభ్రం చేస్తాం.

–ఎ రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

బీబీ పాటిల్‌తోనే అభివృద్ధి పనులు



కోటగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ



ప్రచారం చేస్తున్న రచన పాటిల్

రుద్రూర్: బీబీ పాటిల్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఆయన కృషి వల్లే జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ చేపడుతున్న పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం పార్టీ మండల కార్యాలయంలో పలువురు యువకులు బీజేపీలో చేరారు. వీరికి లక్ష్మీనారాయణ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శ్యామల కులకర్ణి, గుడుగుట్ల శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, ఏముల నవీన్, పుల్లెల మోహన్‌రావు, మామిడి శ్రీనివాస్, దవులయ్య, గోగినేని శ్రీనివాస్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

మండల కేంద్రంలో బీబీ పాటిల్ కోడలు రచన పటేల్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీజేపీ చేపడుతున్న అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు గణేశ్, గజేందర్ తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డుల కోసం ఒత్తిడి తెస్తాం



ఎడపల్లి: రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ ఇవ్వకుంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒత్తిడి చేసి మూడు నెలల్లో అందజేసేందుకు కృషి చేస్తానని బీజేపీ అభ్యర్థి, ఎంపీ అర్వింద్ అన్నారు. మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్‌లో ఎంపీ మాట్లాడుతూ.. బీజేపీ వరి పంటకు రూ.2300 పెంచిందని, రైతులకు కిసాన్ యోజన కింద రూ.6 వేలు అందిస్తోందని తెలిపారు. రైతులకు కేంద్రం ద్వారానే నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో పబ్బం గడుపుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎన్నికల ప్రచారంలో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



సాటాపూర్‌లో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

వేల్పూర్/ ఎడపల్లి/ నందిపేట్/ వర్ని/ ఆర్మూర్ టౌన్/ భీమ్‌గల్/ నవీపేట/ రెంజల్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండలంలోని పచ్చలనడ్కుడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను వివరించారు. జాన్కంపేట్ గ్రామానికి చెందిన సర్వసమాజ్ సంఘం 40 మంది సభ్యులు జీవన్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్, కుర్నాపల్లి, మంగల్‌పాడ్, ఎడపల్లి గ్రామాల్లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నందిపేట మండలంలోని బాద్గుణ, ఉమ్మెడ, సీహెచ్ కొండూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వర్ని మండలంలోని సైదుపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని రెండో వార్డులో కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత ఇంటింటా ప్రచారం చేపట్టారు. భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. త్రివేణి సంగమ పుష్కరక్షేత్రమైన కందకుర్తిని పర్యాటక కేంద్రంగా మారుస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.



ఉమ్మెడలో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి



పచ్చలనడ్కుడలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి



కుర్నాపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుధాకర్‌గౌడ్

పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ దేవాంగ సంఘం సభ్యులు బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పెర్కిట్‌లోని పీవీఆర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వేల్పూర్ రాకేశ్, గడ్డి కార్తిక్, పిట్టల హరి, గైని చిన్న గంగాధర్, పసుపుల రమణ, గడ్డి రాహుల్, నాగ రాములు, తొగర్ల రవి ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు డేరా మోహన్, గడ్డం మారుతి రెడ్డి, చిట్టి రెడ్డి, బుజ్జి రెడ్డి, కొంతం మురళి, భూపేందర్, శ్యామ్ పాల్గొన్నారు.

నందిపేటలో..

నందిపేట్: పట్టణంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుధాకర్‌గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు వారు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సుధాకర్‌గౌడ్ మహేశ్‌కుమార్‌గౌడ్, వినయ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మంద మైపాల్, అశోక్ గౌడ్, దేవీదాస్ గౌడ్, భోజాగౌడ్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, విజయ పాల్గొన్నారు. మండలంలోని వెల్మల్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వి నయ్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, పిప్పెర సాయారెడ్డి, శ్రీధర్, గాదారి గోపి పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్: మండలంలోని లింగాపూర్ సర్పంచ్ నాగేశ్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, పల్లె శేఖర్, కుంట రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు



పొట్టిగుట్టలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



నందిపేటలో..

వర్ని/నందిపేట్: కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణను అభివృద్ధి చేసిన ఘతన బీఆర్ఎస్‌కే ఉందని పలువురు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. వర్ని మండలంలోని పొట్టుగుట్ట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ను గెలిపించాలని కోరారు. నర్సింగ్, రామకృష్ణ, మోతీలాల్, కిశోర్ పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరుతూ నందిపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ఉల్లి శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రాజశేఖర్, కొత్తూర్ భరత్, సయ్యద్, ఉస్మొద్దీన్, నాందేవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



రుద్రూర్: మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంత్ గోరా కుంబార్ పల్లకీను సేవను వైభవంగా నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి విఠలేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుమ్మరి సాయిలు, బాలరాజు, దశరథ్, అశోక్, లక్ష్మణ్, రాజు, హన్మాండ్లు, చిన్నప్ప, విఠల్, లాలయ్య, పోశెట్టి, ఉదయ్, గంగారాం, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్‌లో..

మండల కేంద్రంలోని విఠల్ రుక్మిణీ గోరా కుంబార్ ఆలయంలో పుణ్యతిథిని సోమవారం ఘనంగా నిర్వహించారు. వారం రోజుల పాటు ఆలయంలో అఖండ హరినామ సప్తాహం చేపట్టారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ప్రవాస భారతీయుల సంక్షేమంలో భాగస్వాములవుతాం

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్: ప్రవాస భారతీయుల సంక్షేమంలో తాము భాగస్వాములవుతామని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో ప్రవాస భారతీయుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కోటపాటి నరసింహా నాయుడుని ఎమ్మెల్యే సోమవారం కలిశారు. పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రవాస భారతీయుల సంక్షేమ, హక్కుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడిగా చేసిన ఉద్యమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కోటపాటి బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరడాన్ని అభినందించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

సీఎం రోడ్ షోను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి

పెర్కిట్: పట్టణంలో ఈ నెల 8న నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో సోమవారం పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవుని పేరుతో రాజకీయాలు చేయడం బీజేపీకే సాధ్యమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, ఎంపీపీ పస్కనర్సయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, నాయకులు విఠం జీవన్, భోజారెడ్డి, గడ్డం మారుతి రెడ్డి, కొంతం మురళీధర్, ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిరెడ్డి, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తికి సన్మానం



బోధన్: పట్టణ కేంద్రానికి చెందిన శేషతల్ప సాయి బోధన్ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తిగా నియామకం కావడంతో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు సోమవారం సన్మానించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈరడి పోశెట్టి, ప్రతినిధులు వాజిద్ హుస్సేన్, శ్రీధర్‌బాబు, డాక్టర్ సమ్మయ్య, రాఘవేందర్, న్యాయవాదులు గంగారెడ్డి, హన్మంత్‌రావు, రాజుపటేల్, నరేశ్ కులకర్ణి, కాశీంబాషా, అజార్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అండగా బీజేపీ



వర్ని: కార్పొరేట్ శక్తులకు బీజేపీ అండగా నిలుస్తోందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు. సోమవారం మోస్రా మండల కేంద్రంలో బీడీ కార్ఖానాలో ఇండియా కూటమిలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేశ్ షెట్కర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు నన్నే సాబ్, మేకల మల్లేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

డొంకేశ్వర్: పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన డొంకేశ్వర్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులను జీపీ, వీడీసీ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులు ప్రణవ్ తేజ, నిశాంత్, లవన్ కుమార్ 10జీపీఏ మార్కులు సాధించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ గౌడ్, కారోబార్ నరేశ్, ఉపాధ్యాయులు సదానందం, గంగారెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

బోధన్‌లో..

బోధన్‌టౌన్: పట్టణంలోని కుర్మగల్లీకి చెందిన సాత్విక పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించడం అభినందనీయమని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం అన్నారు. అనంతరం సాత్వికను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, రవి శంకర్‌గౌడ్, అశోక్‌గౌడ్, సాగర్, చంద్రయ్య, ప్రవీణ్‌జాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు..



ఉత్తమ సేవలు అందించిన వారిని సన్మానించిన ఖాందేశ్ శ్రీనివాస్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సంస్థ సభ్యులు వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న నలుగురిని సన్మానించారు. సామాజిక సేవలందిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన విద్యా ప్రవీణ్ పవార్, రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్ష, కార్యదర్శులు పట్వారి విద్యా గోపీకృష్ణ, పట్వారి తులసి విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఆర్మూర్ మీ సేవ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా మీర శ్రావణ్ ఎన్నికైన సందర్భంగా నలుగురిని అభినందించారు. కార్యక్రమంలో గోనె శ్రీధర్, జిందం నరహరి, శ్రీకాంత్, డాక్టర్ బేతు గంగాధర్, ఖాందేశ్ సత్యం, మక్కల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ పరిసరాల్లో ఉన్న దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మ, హనుమాన్ ఆలయాలను సందర్శించారు. అనంతరం నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో బి.సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, కొంతం మంజుల మురళి, సతీశ్, ప్రశాంత్‌గౌడ్, బొండ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంజుమ్మల్ బాయ్స్ – 01.05, 7.00 టిల్లు స్క్వేర్ – 4.00, శబరి (తెలుగు) – 10.15
స్క్రీన్-2 –	ప్రసన్నవదనం (తెలుగు)– 12.40, 6.40, 9.45 మంజుమ్మల్ బాయ్స్ – 3.45
స్క్రీన్-3 –	ఆ ఒక్కటీ అడక్కు – 12.30, 3.25, 6.20, 9.15
స్క్రీన్-4 –	బాక్ (తెలుగు)– 12.00, 3.10, 6.20, 9.30